శ్రీభవానీశంకరస్తోత్ర
శతకము

13021

[illegible]

# శ్రీ భవానీశంకరాష్టోత్తర శతకము

[illegible]

శ్రీ [illegible]

కూరపాటి వేంకటరత్న కృతము.

---

శ్రీ [illegible] గడ్డ కొండయ్యాచారి
గారిచే ప్రకటితము.

మొదటికూర్పు 500.

కాకినాడ.
[illegible] వెంకటరంగారావుగారి గంగా అండ్ కో.,
ముద్రాక్షరశాలలో ముద్రితము.

1930.

[illegible]

# అంకితము.



శ్రీ యార్లగడ్డ కొండయ్యచౌదరిగారి సతీమణియు, మృతంజీవియునైన శ్రీమతి మాణిక్యాంబకు॥

# పీఠిక.

---

శ్రీ బాలకవి కూరపాటి వేంకటరత్నంగారు బాల్యమునుండి యు నామిత్రులు. "సమానవయస్కులకు క్షణకాలములో మైత్రి లభ్యమగు" నను నార్యోక్తికి వ్యతిరేకముగా, వయోవృద్ధుఁడనగు నాకును, షోడశ శరద్వయస్కుఁడగు నీబ్రాహ్మణ బాలునకును మైత్రి తారసిల్లుట యనేకుల కాలోచనీయమే! కాని యీబాలుని కవితానైపుణ్యమే మాపరస్పరానురాగమునకు బ్రధాన కారణము. వీరికవిత్వము కర్ణరసాపేయము. ప్రప్రథమమున నీభవానీ శంకరాష్టోత్తరశతకమును జెప్పి తీసికొని రావలసినదని నాసతీమణియే వీరిని బ్రోత్సహించినది. కాని మానారీతిలకమీ పద్యరాజముల వినకుండనే పరలోకప్రయాణ మొనరించియుండుటచే నేదీనినామూలాగ్రముగా విని సర్వజన సంతోషదాయకమగు నీచిన్నిపొత్తమును నా భార్యపేర నచ్చొత్తించితిని. "హయ్యంగవీనమునకు స్తోత్రపాఠము లనవసర"మనునది సర్వజనవిదితమే! ఈ బాలకవికులతిలకు నాశీర్వదించి యిందలి గుణగ్రహణబాధ్యత గుణగ్రహణపారీణులగు మా పాఠకులకే యొప్పగించి కొన్ని చక్కనిపద్యములిందు స్థాలీపులాక న్యాయముగా నుదహరించెదను.

ఉ॥ వాణికరాత్తమైన ద్విజ ♦ వంశజుఁడు న్బర పాలనైవ క
ళ్యాణమొనర్ప యోజనల ♦ సల్పుటనేఁయు లేనిగ్రామమున్
బ్రాణములేని మానవుని ♦ భంగిసదా శయనించుగాని, యీ
క్షోణితలాన నొందునె? య ♦ శోవిభవంబు; భవానిశంకరా!

చ॥ పలుకులుతోడరాని పసి ♦ పాపలచేఁ బలికించు నాతఁడ
ప్పలుకులుమున్న యల్వడిన ♦ బాలురచేఁ బలికింపకుండునా !
పలుకులకాతఁడుండఁ గొద ♦ వా యని నమ్మి భవచ్చరిత్రము
ల్వలి కెదఁ బల్కఁజేసికొను ♦ బాధ్యతనీది; భవానిశంకరా !

ఉ॥ ఈవసుధాతలంబనున ♦ దేయొక నాటకరంగ, మిందులో
జీవియె పాత్రధారి; ప్రతి ♦ జీవియుఁ దన్నియమప్రకార మిం
దే వసియించి నర్తనమ ♦ దేవిధి సల్పును సూత్రధారివై
జీవుల సద్విధిన్ మలయఁ ♦ జేసెదవీవు; భవానిశంకరా !

ఉ॥ ఎవ్వఁడు నీరువోసె నొక ♦ యింతయుఁ జీల్చక నారికేళమం
దెవ్వఁడు బిడ్డనుంచె నొక ♦ యింతయు విచ్ఛక మాతృగర్భమం
దెవ్వఁడు తిండిపెట్టె నెటు ♦ లేగి మహాశిలలోని కప్పకుం
కెవ్వఁడు చేయు నీవొకఁడ ♦ వే యివియెల్ల; భవానిశంకరా !

ఇట్లు,
సమస్తబుధజన విధేయుఁడు,
యార్లగడ్డ కొండయ్యచౌదరి,
వేళంగి.

---



శ్రీహరిహరహిరణ్యగర్భేభ్యోనమః.

# అంకితము.



సీ॥ శ్రీవిశిష్టము ధరి ♦ త్రీ మండలమునఁ దు
ల్యాతీరమందు వే ♦ శంగిపురము;
వాణీశివాణీ ని ♦ వాసస్థలము శ్రీమ
దిందిరాసుందరీ ♦ మందిరమ్ము;
పరమపతివ్రతా ♦ వసథమ్ము నిష్ఠాగ
రిష్ఠభూసురభూత్రి ♦ విష్టపమ్ము;
కవికులార్ణవ శీత ♦ కరపుణ్యనిలయమ్ము;
సత్కళా పారీణ ♦ జన్మభూమి;
గీ॥ శిల్పవిద్యాప్రవీణ ♦ సత్కల్పకమ్ము
వర్ణనాతీత పరమ శో ♦ భాయుతమ్ము
వరపిఠాపురాధీశ్వర ♦ పాలితమ్ము
ధర్మకార్యధురంధర ♦ ధామమందు;

సీ॥ శ్రీమన్మహాశేము ♦ షీసుధావారాశి
హరినామసంకీర్త ♦ నాభిలాషి;
నిఖిలమహీసురా ♦ నీక సద్బంధువు
ఘనకవిజన మహా ♦ కల్పతరువు;
సంస్కృతాంధ్ర ద్విభా ♦ షా సురాచార్యుండు
తజ్జ్ఞసుర స్తవనీయ ♦ మానసుండు;
దారుణగర్వ కాం ♦ తారాగ్నిహోత్రుండు
సర్వదిగంత వి ♦ శ్రాంతయశుఁడు;

గీ॥ బాహువిక్రమాధిక శాత్రి ♦ వనమువర్తి;
సతత సత్యసామ్రాజ్యైక ♦ చక్రవర్తి;
యార్లగడ్డాన్వయాబ్ధి ♦ సుధాంశుమూర్తి;
భానునిభమూర్తి ♦ కొండయాఖ్యానువర్తి.

సీ॥ ఇమ్మహనీయుని ♦ యిల్లాలు ధర్మగు
ణోపేతి సాహసా ♦ భ్యుదయమాత;
నాథపదారవిం ♦ దపరాగభూషణ
సముదపుష్పంధయ ♦ విమలవేణి;
అఖిల పురాణేతి ♦ హాస మహాకావ్య
శ్రవణాభిలాషి దరి ♦ వ్యవసరాశి;
యాచకలోక క ♦ ల్పావనీరుహమును వి
స్తారకృపా సుధా ♦ సాగరమ్ము;

గీ॥ న్యాయమార్గ ప్రధాన; దీ ♦ నాభిమాన;
భాసురాంగ సౌందర్య ర ♦ తీసమాన;
మార్గికుల సింధుజాత ర ♦ మాలలామ;
జ్ఞానవార్ధి; మాణిక్యాభి ♦ ధానసాధ్వి.

ఉ॥ ఈమె మనోవిభుండు తన ♦ యింటికి ముగ్గొనిపోయిపద్యముల్
వేమరుచెప్పుచుంచు నను ♦ వేడుచునుండె శివాఁడు నేనునున్
హైమవతీకళత్రి మహి ♦ మాములు వర్ణనచేయఁబూనఁ జే
తో ముదమొందితాను సతి♦తో వినునానుడు లీమె యొక్క చో।

చ॥ తనవిభుడిట్లు నామకయి ♦ తమ్ము లనారతమాలకించి, నె
మ్మనమున మోదమొందనొక♦మారుననున్ బిలిపించియిట్లనున్
జనునొకో? యోయిబాలకవి♦చంద్రమ! యీపుర మేలుచైనమున్
వినుతియొనర్పకుండుటలు ♦ పెద్దలమాటలుర్తి నేతువే?

కం॥ కావున నీపురమేలెడు
దేవుని గారుణ్య నిధిని దీనజనసమూ
హావనునిన్ సంతృప్తుని
గావింపుము పద్యకుసుమ కల్పకముఁచే.

చం॥ అనవిని నాకవిత్వమొక ♦ యమ్మకునైన ముదమ్ముఁగొల్ప నం
చు నెదఁదలంచి పల్లెయని ♦ సూక్తులవల్కితిఁ గానిపద్యముల్
వినకయె యీసతీమణి త్రి ♦ విష్టపనాయక దర్శనార్థమై
చనియెను విద్యనేర్వఁగ వి ♦ శాఖపురంబున కేనత్రెంగితిన్.

చం॥ పిదప భవానిశంకరుని ♦ పెండ్లికి నీమెఘవృందు పద్యముల్
మృదుమధురోక్తులన్ బుధులు ♦ మెచ్చఁగ వ్రాయుమటంచు నత్తర
మ్ముదయ లిఖింపనేఁజదివి ♦ మోదమునొంది సదాసమస్తసం
పదలనొసంగు శ్రీని మహిమల్ ♦ గొని యాడుచు గైతలల్లితిన్.

చం॥ తదుపరి కొండయాఖ్య నిబు ♦ ధప్రివరుండి వియొక్కనాడునే
జదువగ నాలకించి కవి ♦ చంద్రులు మెప్పనుగ్రహించుటన్
మదిముదమొందె నాకు బహు ♦ మానము సంగిసమస్తయాచక
హ్రిదమగు భాగ్యపేరఁ గృతి ♦ నవ్వొనరింపగఁ జేసెనిమ్ముగన్.

శా॥ ప్రాణంబుల్ జనుదాక భక్తృపదనే ♦ వల్ బాయకున్నట్టియా
మాణిక్యాంబకు బుణ్యలోకమును ని ♦ మ్మాడ్కిన్ భవానీశ క
ల్యాణంబుల్ బొనరించుకొండయకు సౌ ♦ ఖ్యప్రాప్తియున్ బూనిశ
ర్వాణీహృన్నిలయప్రసూన హారు ♦ డాహ్లాదంబుతో నీయుతన్.

శ్రీ బాలకవి కూరపాటి వేంకటరత్నం.

శ్రీ భవానీశంకర పరబ్రహ్మణేనమః.

# శ్రీ భవానీశంకరాష్టోత్తర శతకము.



ఉ॥ శ్రీమదగాత్మజాత్యమల ♦ చిత్తసరోజ దివాకరత్రి! ల
క్ష్మీమహిళాతనూభవ వి ♦ జృంభిత గర్వవనాగ్నిహోత్రి! సు
త్రామ సరీసృపాధిప మ ♦ రాళరథాద్యమరేశ పూజ్య! గో
త్రామరవంశచందనమహావనపాల! భవానిశంకరా! 1

ఉ॥ గంగకు పాలినిచ్చి, భుజ ♦ గంబులకున్భుజమిచ్చి, మత్తమా
తంగజ లేంద్రచారు ముఖ ♦ తారికినంకమునిచ్చి, గౌరిక
ర్ధాంగమునిచ్చి, భృంగికి ప ♦ దాబ్జములిచ్చి, వసింతువిందు వే
శంగి పురాంగనామణి క ♦ శంకయువోవ; భవానిశంకరా! 2

ఉ॥ నీపదముల్నిరంతరము ♦ నెత్తినిదాల్చుటనో! మతేలనో!
యీపురనారి యన్నమది ♦ నిష్ఠమునీకటుఁగానిచో నిటన్
గాపురముండి దీని నల ♦ కాపురమున్మరువంగఁజేతువే?
యీపుర రాజ్యలక్ష్మికిపు ♦ డీడిక నేది? భవానిశంకరా! 3

ఉ॥ ఈనగరాన నీవు వసి ♦ యించుట దీనికిజెంతనున్న తు
ల్యానదియున్నమస్త వసు ♦ ధామరపూజితయయ్యె; బెక్కు శ్రీ
లీనదిలోమునుంగ సక ♦ లేప్సితముల్ఫలియించు, బుత్రసం
తానముగల్గునంచు నెద ♦ నమ్మ్రుదురయ్యు; భవానిశంకరా!

ఉ॥ ధైర్యముఁబూని యే ఘనవ్ర ♦ తంబులనేనియుఁజేయుచున్నిసై
శ్చర్యముఁగల్గియుండియు ద్వి ♦ జన్మల యందతిభక్తితో మన

స్థైర్యమునొంది దానము లొ ♦ సంగెడి యుప్పరవాసులన్సురా
చార్యులకేనియున్బొగడ ♦ శక్యముగాదు; భవానిశంకరా !

ఉ॥ వాణికరాత్రియైన ద్విజ ♦ వంశజుఁడున్బురహాల దైవక
ళ్యాణమొనర్ప యోజనల ♦ సల్పుటనేరియులేని గారిమమున్
జారిణములేని మానవుని ♦ భంగిసదా శయనించుగాని, యీ
క్షోణితలాన నొందునె ? య ♦ శోవిభవంబు; భవానిశంకరా!

ఉ॥ ఏమైలనాగ నిన్నొకని ♦ నేమెనసమ్మి భవత్పదద్వయ
ధ్యాయినియై మెలంగుచు ము ♦ దంబున నన్నగొరుసట్టి కా
త్యాయనితో నినున్బరిణ ♦ యంబగు నట్లొనరించుచున్న నీ
తోయమువారి పీరిదయ ♦ తోఁగనుమయ్య; భవానిశంకరా!

ఉ॥ మున్నవివేకురాలగుట ♦ ముప్పగు; నీజనకుండొనర్చ నీ
జన్నముఁజూడనేగిన ని ♦ జంబని నీవనుచుండనేగ, నా
కొన్నినబోణి నీసుదులు ♦ దూఢియటంచు నెఱుఁగలేక, నే
డన్నలినాక్షితోఁ బరిణ ♦ యంబగుమయ్య; భవానిశంకరా !

ఉ॥ అన్నెలదాల్పుఁ జూచువజ ♦ కన్నముముట్ట, జలంబు దాఁవ, నే
పున్నేములాచరింప, నగు ♦ మోమున బొట్టుధరింపనంచు వా
ల్గన్నులఁగారునీరు చను ♦ కట్టులపైఁబడనేడ్చుచున్న దా
యన్నులమిన్నతోఁ బరిణ ♦ యంబగుమయ్య; భవానిశంకరా !

ఉ॥ అన్నవసీరజాక్షి భవ ♦ దాగమనంబును గోరియున్న దా
పన్నశరణ్యుఁడర్థిజన ♦ పాపవిమోచనుఁడాతఁడింకను
న్టన్ననిశంబుగొల్చును వి ♦ దన్నరాడిది యేమటంచు; నే
డన్నగజాతతోఁ బరిణ ♦ యంబగుమయ్య; భవానిశంకరా !

ఉ॥ రమ్మనినన్ను జేర నొక ♦ ప్రాణసఖుండు భవత్స్వహస్తకా
లమ్మున నీమహత్త్వ మఖ ♦ లంబభివర్ణన చేసినట్టి వ
ద్యమ్ములఁగల్గి పల్లెయని ♦ యంటయొకాని యెఱుంగనైతిఁ బం
దొమ్మిది యేండ్లవానికిది ♦ దుర్లభమంచు; భవానిశంకరా!

ఉ॥ ఎక్కుడుబత్తిఁ దేవల ♦ నేకులు నిన్నదలోస్మరించుచున్
నిక్కపు నీమహత్త్వము గ ♦ ణింప సమర్థులుగారనంగనా
కెక్కడగల్గు నీమహిమ ♦ మెన్నసమర్థత లోకులిట్టి ప
న్వాక్కులువిన్న నబ్రముగ ♦ నవ్వుదురయ్య; భవానిశంకరా!

ఉ॥ పలుకులతోడరాని పసి ♦ పాపలచేఁ బలికింపనాతఁడ
ప్పలుకులు మున్నెయుల్లడిన ♦ బాలురచేఁ బలికింపకుండు నా!
పలుకుల తాతడుండఁగొద ♦ వా? యనినమ్మి భవచ్చరిత్రము
ల్వలికెదఁ బల్కఁజేసికొను ♦ బాధ్యతనీది; భవానిశంకరా!

చ॥ చదివియెఱుంగనాంధ్రమును ♦ సంస్కృతమున్గదుఁరంతయేని, బ్రాఁ
జదువులరూపమేయెఱుఁగఁ ♦ జాల, సుధారసపూరణంబులో
పదముల, నర్థభావములఁ ♦ బద్యములల్లగడంగితిన్ జయ
ప్రదముగ, భారమున్భవదు ♦ రంబునవైచి; భవానిశంకరా!

ఉ॥ మాపముదుప్వ యవ్వయసు ♦ మీరినకార్యముబూని యాసుభ
ద్రాసుతుఁడాచరించిన వి ♦ ధంబున దీనినొనర్చె నీసుభ
ద్రాసుతుఁ డాతడొంటరు ష్టి ♦ రంబగు సద్యశమాతఁడెట్టి బ
ల్వాసెయు వన్నెయున్గలుగు ♦ బాలకుఁడానొ? భవానిశంకరా!

ఉ॥ శాలువవల్లెవెమకొని ♦ శాస్త్రవిమర్శనఁ జేతుమంచు బే
రోలగమందుసత్కవి జ ♦ నోత్కృతులెల్లఁగరానమాటుచున్

జాలఁద్రుణీకరించు కవి ♦ చంద్రులు నాశతకంబుగాంచి మే
ల్మేలనఁజేతు భారము స ♦ మేతమునీది; భవానిశంకరా!

ఉ॥ ఇప్పలుపల్కులేల విను ♦ మేనునిజంబు వచింతు దీనినిన్
జెప్పినదీవు వానిగుడి ♦ చేతలిఖించిన దేను కైతలన్
జప్పనిపల్కులున్న నవి ♦ సర్వము నీవినుమయ్య వ్రాతలన్
దప్పులుగల్గునేని యవి ♦ నావినుమయ్య; భవానిశంకరా!

చం॥ హ్రదమున స్నానమాడి హృద♦యంబుననిశ్చలభక్తితో భవ
త్పదసరసీరుహాంబులకు ♦ వందనముల్ఘటియించి, నేలస
న్మృదుమధురోక్తులన్గన స ♦ మీహితమైన భవత్ప్రవర్తన
ల్ముదముఁనగైతముల్ను కవ♦బూనితినయ్య; భవానిశంకరా!

చం॥ జననము నందగోరిన ప్రి ♦ శస్తమహాత్యకులంబె, పిమ్మటన్
మను నెడఁగోరతు క్తమగు ♦ మంత్రిపదాగమనంబె, పైనఁజె
ప్పిన వినవింపుగాల్పెడు గ ♦ విత్వము, దారివగలంపులో జనిం
చినఁదగు గోస్తనీరసము ♦ శ్రీపరమేశ; భవానిశంకరా!

చం॥ భువిని నియోగివంశమునఁ ♦ బుట్టగరా దటుఁబుట్టనేని శై
శవమునఁ జావుమే లటులఁ ♦ జావకయున్న ధనంబుతేకనే
కువలయ పాకశాసనున ♦ కున్నదివాగ్రిసి కాకయుండ రా
దివియనులేనిచో నటవి ♦ కేగుట మేలు; భవానిశంకరా!

ఉ॥ ఈశ! నగాత్మజేశ! భువ ♦ నేశ! మహేశ! ఖకేశ! యచ్యు, నా
కాశమువంకకున్వదన ♦ కంజముద్రిప్పియుఁ గేలుమోడ్చియు
న్నీశుభనామ మంత్రముల ♦ నిర్జనసీమలనొంటి నిల్చి వా
లాశనులై జపించిన భ ♦ వాదులుఁవోవు; భవానిశంకరా!

చం॥ ధనమును మందిరమ్ములను ♦ దారసుతాదుల నెల్లవీడి, కా
ననమున కేగి సన్నుతిది ♦ నంబు మనంబున సంస్మరించి, పొం
దెనుగదా? చావుపుట్టుకలఁ ♦ దేలి, భవద్వదనారవిందము
న్గని ముదమొందు భాగ్యమును♦గాధిసుతుండు ; భవానిశంకరా!

చం॥ ఫలములొసంగ నీవె మరు ♦ వచ్చిననిక్క దెలియంగలేక చే
రలు కరణంబొనర్చుటకు ♦ నైనను డీకొనువానికి న్వరం
బుల నిడువేళనీకు నిక ♦ మూఅయు బొఅయునొక్కటే! భవ
న్నిలయమునైననిత్తువ త ♦ నిస్గరుణించి ; భవానిశంకరా!

ఉ॥ పాశుపతాస్త్రమున్బడయు ♦ వాంఛఁదపంబొనరించు పాండుభూ
మీశతృతీయనందనుని ♦ భీష్మము దీర్పగబోయవైవరా
హాశరణంబొనర్చి తుద ♦ కాతనిశక్తికిమెచ్చివాని కా
యాశుగమిచ్చి మోదమున ♦ నంపితగాదె ? భవానిశంకరా !

ఉ॥ బత్తుఁడుధర్మమార్గమెడఁ ♦ బాయకచిత్తము నీపదాంబుజా
యత్తమొనర్చి సజ్జనుల ♦ హా! యనుకార్యము లావరించువో
మత్తుఁడు దుష్ప్రవర్తనుఁడు ♦ మర్త్యకులాధము డెవ్వఁడైననా
పత్తులఁ గల్గఁజేయునది ♦ బాపముగాదె? భవానిశంకరా !

చం॥ ఉరగముజుట్టి మంథరము ♦ హోన్నతపర్వత మబ్ధిముంచి ని
ర్జరులు, సిలింపశాత్రవులు ♦ దరిచ్చునెడ న్వెలివచ్చు లోకభీ
కరమగు కాలకూటమును ♦ గ్రక్కునమ్రింగి గళంబునన్నిరం
తరమువసింపఁజేసిన యు♦దారుఁడవండు ; భవానిశంకరా !

ఉ॥ అన్నిటినిన్సృజించిన మ ♦ హాత్ముఁడవీవు , భవుండవీవు శ.
శ్వన్నుత దేవమానవ ని ♦ శాచరయక్షుఁడవీవు ; జ్ఞానసం

పన్నుఁడవీవు, సాధుజన ♦ వంద్యుఁడవీవు, హరుండవీవు ; ని
న్నెన్నఁగఁజేయు వారికఘ ♦ నాశనమౌను, భవానిశంకరా!

ఉ॥ ఈవసుధాతలంబను న ♦ దీయొకనాటకరంగ మిందులో
జీవియెపాత్రధారి, ప్రతి ♦ జీవియుఁ దన్నిమయప్రకార మిం
దేవసియించి నర్తన మ ♦ దేవిధిసల్పును, సూత్రధారివై
జీవులసద్విధిన్ మలయఁ ♦ జేసెదవీవు ; భవానిశంకరా.

ఉ॥ ఎవ్వఁడునీరువోసె నొక ♦ యింతయుఁ జీల్చకనారికేళమం
దెవ్వఁడుబిడ్డనుంచె నొక ♦ యింతయుపిచ్చక మాతృగర్భమం
దెవ్వఁడుతిండిపెట్టె నెటు ♦ లేగి మహాశిలలోనికప్పకిం
కెవ్వఁడుచేయు నీవొకఁడ ♦ వే యివియెల్ల, భవానిశంకరా!

చం॥ గిరులనదుల్ సృజించి పరి ♦ కించి సరిత్పతిఁజేరు కైవడిన్
నరులఖిలాదితేయుల కొ ♦ నర్చు సమస్కృతులెల్ల నిర్జగే
శర్వరుఁడవు, భూతనాథుఁడవు ♦ సర్వమహీశుఁడవీవుగాన నీ
పరమగునంచు ధీయుతులు ♦ బల్కెదరయ్య, భవానిశంకరా!

ఉ॥ మాయసృజించినాఁడవు స ♦ మస్త చరాచరభూతకోటి! నీ
మాయతెలుంగ నాల్గుపగ ♦ మంబులునేర్చిన దేవతాగురుం
డో! యురగాధిశీతకరు ♦ ఁడో! తగు, కేవలమూఢుఁడ న్నను
ప్రాయుఁడ నెట్లెఱుంగఁగల ♦ వాఁడనిదెల్ల, భవానిశంకరా!

ఉ॥ దేవుఁడొకండెచేసె వసుధా ♦ వలయంబు నతండెగాని యీ
పావకుఁడాదిగాఁగలుగు ♦ వారు జనాళినిలేశమాత్రమున్
బ్రోవఁగలేరు వీరలకు ♦ బూజలుసల్పక సల్పుఁడొక్కఁడే
దేవునకంచు మూఢులిల ♦ దెల్పుదురయ్య, భవానిశంకరా!

ఉ॥ మాధవుఁడంచు వైష్ణవులు ♦ మాధవుఁడంచు బురారిభక్తులా
రాధనఁజేతురీ హరిహ ♦ రద్వయ మీవయటంచునమ్మి యే
భేదమెడన్దలంపక వి ♦ వేకముగల్గిన మానవుల్సమా
రాధనసేతురింతకను ♦ రాగముగాదె; భవానిశంకరా!

ఉ॥ కేశవుఁడాదిదేవుఁ డ ♦ కేశుఁడుగాఁడనునంత వైష్ణవుల్
కేశవసన్నిధానమున ♦ కేగుదురే? ప్రమథాధిపుండెయా
దీశుఁడటంచు బల్కియట ♦ కేగకపోదురె శైవులొక్కఁడే
యీశుఁడటంచునమ్మి భజి ♦ యింపనఘంబె? భవానిశంకరా!

ఉ॥ అంగజుఁడంగనాళికి ని ♦ రంతరతాపము గల్గఁజేయగా
నంగవిహీనుఁజేసితివి ♦ యాయనమానసము సైచువాఁడె? నీ
కుం గనులామనోహరున ♦ కున్వివరింపగభేదమున్న; నా
మంగళవాఁడు నీవునొక ♦ మాదిరినారె? భవానిశంకరా!

ఉ॥ ఆవసుదేవనందనుని ♦ యాననమందు వెలుంగునొందు నా
కావిరిబొట్టు నీవుమును ♦ గాయజుఁగాల్చినకన్ను; వాఁడు సి
దాద్రివశుఁడై పరుండుదగ ♦ రాజు భవద్భుజభూషణంబు, మీ
కేవిషయానభేదమిక ♦ నెట్లుగలుంగు, భవానిశంకరా!

చం॥ పశుపతివీవు వాఁడుపశు ♦ పాలకుఁడానన మందలందనీ
వశమునసుండు గోమయపు ♦ భస్మము వానివశంబునందహ
ర్నిశలును నుద్ధబూడిద క ♦ నీసమయేనియు నుండుమీకు నే
విషయమునన్దలంప నిక ♦ భేదముగల్గు; భవానిశంకరా!

ఉ॥ శైలములెత్తువాఁడతఁడు ♦ శైలసుతాధివరుండవీవు నీ
రాలయుఁడాతఁడాపగల ♦ నాపగకర్తగలాడవీవు కీ

లాలధరాంగుఁడాతఁడు జ ♦ లంధరకంఠుఁడవీవు మిమ్మునిం
కేలొకొ? భిన్నులంచువచియించుచునుందు్రు; భవానిశంకరా!

ఉ॥ వారిని తన్నియందు రఱ ♦ వారఁదనుంగున నీరమందురీ
పేరులువేరుగాని పర ♦ భేదములుండునె ? వారికవ్విధిన్
దూరమణీ మనోహరుఁడు ♦ మాధవుఁడంచు జనుల్వచించుచున్
పేరులువేరులౌనికన ♦ భేదముమీకు; భవానిశంకరా !

చం॥ హరియెహరుండు నీహరుడె ♦ యాహరి; వీరిక భేదమంచునే
నరుడెపు డంతరంగమున ♦ నమ్మిచరించునొ వాఁడె ముక్తిఁదా
హరియన దిట్టుశైవులు, పు ♦ రారియనంగనె దిట్టువైష్ణవుల్
నరక నివాసులయ్యెదర ♦ నం దురితంబె? భవానిశంకరా !

ఉ॥ పామరుఁడైన నెప్పుడెడ ♦ బాయని భక్తినొకింతగల్గి ని
న్నేమనియాత్మలోన స్మరి ♦ యించినమోక్షమునొందు, ఋ
గ్యజుస్సామము లభ్యసించిన ద్వి ♦ జప్రివరుండునుదాసివీడియే
నామము వెట్టియున్ జపము ♦ నర్పినవఱ్ఱున్; భవానిశంకరా !

చం॥ సతులఁ బతివ్రతామణులఁ ♦ జందనగంధులవీడియేన నా
రతమపగాములైన పర ♦ భామలఁగూడెడు హారిభంగి స
న్మతములవీడి చేరుదురు ♦ జ్ఞానములేని జనుల్మహా ప్రమ
త్తతజని నాస్తికత్వపు మ ♦ తంబులలోన; భవానిశంకరా !

ఉ॥ తల్లియుఁ దండ్రియున్దమకు ♦ దైవములంచు దలంచుచుండు వా
రుల్లమునన్మతేతరము ♦ లొల్లనిపూరుషు లన్యకాంతలం
దుల్లముజేర్చునట్టి నరు ♦ లుత్తముతౌదురు కానివీనియుం
డెల్లను భిన్నమర్త్యులు ♦ హీనులుగారె ? భవానిశంకరా !

ఉ॥ యెవ్వనిరాజ్యమందు వసి ♦ యించునో నాస్తికుడా నృపాలుడిం
కెవ్వడు వానికిన్దెలిసి ♦ యేనియు స్నేహమొనర్చునట్టి వాఁ
డివ్వసుధాస్థలిన్విడిచి ♦ యేగియమాలయమందు వానితో
నువ్విళులూరుచు న్నిరతి ♦ ముందురుగాదె భవానిశంకరా!

ఉ॥ నాస్తికుడాడుమాటలు వి ♦ నంగ నఘంబగుగాని వానికిం
వాస్తవశక్తినీశ్వరుడొ ♦ వండో? యతడెటువంటివాఁడో? యే
యాస్తికుడైనఁజెప్పి హృద ♦ యంబున నాటగలుంగునేని యా
యాస్తికుఁడెట్టి పుణ్యవతు ♦ డౌనరుఁడౌనొ? భవానిశంకరా!

ఉ॥ యౌవనమందు ధర్మచ ♦ రులై తుదివార్ధకమందు నోజగ
త్పావన! యోమహాదురిత ♦ పావక! యోదనుజాంతకా! భవ
త్సేవయొనర్ప మాకిక వి ♦ శేషసమర్థతలేదు వేమమున్
బ్రోవగదే యటంచడుగ ♦ బూనుదురయ్య; భవానిశంకరా!

ఉ॥ జక్కులఫ్రేనీకిన్నఘుఁడు ♦ సర్వచరాచరభూతనేత; యే
భక్తునినైన మ్రొక్కు తన ♦ బత్తులపాలిటి వేల్పుటావు; పె
న్రొక్కసి మూకలన్ఘన దు ♦ రంబునవచ్చిన జోదటంచు ని
న్మ్రొక్కవ సంస్తుతించుగదె ♦ మానవుడప్డు; భవానిశంకరా!

చం॥ పడుచుతనంబునందు పర ♦ భామలఁబట్టి బలాత్కరించినే
నిడుములువెట్టుచుండుటొరు ♦ లెవ్వరెఱుంగరటంచు నెంచి తీ
శుఁడవగునీవు నాపనుల ♦ జూచుచెఱుంగ కటంచు దుష్టుఁడ
ప్పుడుగరుణించి బ్రోవుమని ♦ మ్రొక్కడెనీకు; భవానిశంకరా!

ఉ॥ చిన్నతనంబునందు పల ♦ చేడియకై వడిసంచరించి సం
పన్నగృహస్థుఁడైనపతి ♦ ప్రేమముదీయఁ దలంచినట్టి నా

తన్నదురాత్మురాలిక జ ♦ గం బనుచున్న ? బిరానయోగ్రపుమా
యన్నయటంచు నిన్గలట ♦ యప్పుడు వేడు; భవానిశంకరా !

ఉ॥ అన్నము లేక భక్తులగ్ర ♦ హంబుల కేగి భుజించువాండు మీ
కన్నిటినీయగల్గునె ? ధ ♦ రాధిపతిన్గాని యూడిశేని వాం
డన్నియునీయంగల్గునిక ♦ నాతనిగొల్వకుడంచు బల్కుతి
న్నన్ను క్షమించిగావుమను ♦ నాస్తికుండప్పు ! భవానిశంకరా !

ఉ॥ బిచ్చమునుంగు చీవునిను ♦ వేదవిధంబున మద్గృహానకు
న్వచ్చిన నీమహత్వమిటు ♦ వంటిదటంచు నెఱుంగలేక నేం
గుచ్ఛితబుద్ధికుక్క నిను ♦ గొల్పితినన్నిపుడేలుమంచు బ
ల్కొగ్రిచ్చుకుబచ్చుగూడనిను ♦ బూనికవేడు ? భవానిశంకరా !

ఉ॥ ఓసరసీరుహాక్షియుగ ♦ ఓమునివర్య కులాన్వయాబ్ధి జా
ఓసజలాబ్దవర్ణగళ! ♦ ఓదురితౌఘ మహావనానలా !
ఓ సకలామరాభినుత ♦ ఓ నిఖిలార్తజనాళిరక్షకా !
ఓ సమవారిభీతికర! ♦ ఓయవికార ! భవానిశంకరా !

ఉ॥ అట్టి లసద్గుణాకరుండ ♦ వౌ భవదీయ పదాంబుజంబులన్
బట్టుదు, ముద్దులాడుదు ; ♦ మనంబుననిత్యము సంస్మరింతునా
పుట్టుకలన్ హరించి, నను ♦ బుణ్యచరిత్రుని జేయరావె! నీ
పట్టిని, నిన్ననమ్మితిం గృ ♦ పావరిపూర్ణ ; భవానిశంకరా !

ఉ॥ ఇమ్ముగ నీమహత్త్వమెద ♦ నెంచి యఘాంతకమైన నీదునా
మమ్మును నేర్చ దించితి సు ♦ మా ! యిటు లేబదినాల్గుపద్యముల్
నమ్ముగదయ్య హామనము ♦ నగ్గలనిశ్చలభక్తినాదు పా
పమ్ముకడంబాపుమయ్య భవ ♦ బంధవిముక్త ; భవానిశంకరా !

సమాప్తము.

## [illegible]

| పుట. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| | | **పీఠిక.** | |
| 1 | 17 | ద్యో | ద్యై |
| 2 | 8 | నీ | ని |
| 2 | 10 | చ్ఛ | చ్ఛ |
| | | **అంకితము.** | |
| 2 | 21 | టు | ట్లు |
| | | **శతకము.** | |
| 3 | 1 | జీర | బిల్వ |
| 8 | 15 | [illegible] | [illegible] |
| 5 | 14 | చొ | చో |
| 8 | 5 | చున్ | నీ |
| 8 | 14 | ర్పి | ర్బి |
| 9 | 6 | త | తం |
| 10 | 13 | బి | భి |

---